

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com


నల్గొండ యాదాద్రి సూర్యాపేట

మంగళవారం 02 డిసెంబర్ 2025 పేజీలు 8


# సర్పంచ్ పీఠానికి భలే క్రేజ్

## రెండో విడత జోరుగా నామినేషన్ల పర్వం
## గ్రామాల్లో వేడెక్కిన రాజకీయం
## రసవత్తరంగా మారనున్న పల్లెపోరు
## ప్రలోభాలకు తెరలేపుతున్న నాయకులు

**ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పంచాయతీ సమరం రానే వచ్చింది. ఈసారి సర్పంచ్ పీఠానికి భలే క్రేజ్ వచ్చింది. ముఖ్యంగా యువతే పోటీలో ముందున్నట్టు చెబుతున్నారు. తాజా, మాజీ ఎమ్మెల్యేలు ఒకే మండలానికి చెందిన వారు కావడంతో స్థానిక ఎన్నికలు మండలంలో ప్రతిష్టాత్మకంగా మారాయి. డబ్బులు ఉన్న వ్యక్తి కంటే క్యారెక్టర్ ఉన్న వ్యక్తికి పట్టం కట్టాలన్న భావనతో మండల ప్రజలు ఉన్నారు. ప్రజల నాడీ తమ వైపు మలుచుకునేందుకు ప్రధాన పార్టీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. సభ్యత సంస్కారం ఉన్నవాడే సర్పంచ్ అవ్వాలని యువకులు, ప్రజలు కోరుతున్నారు. మండలాల్లో స్థానిక ఎన్నికలకు ప్రధాన పార్టీలు అభ్యర్థులను ఎంచుకోవడంలో నిమగ్నమయ్యారు.**






**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎమ్మెల్యేలు వారి ఉనికిని నిలుపుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కానీ ప్రజల నాడి తెలియక ఏఫలితం ఎవరికి ఏవిధంగా వస్తుందో అర్థం కాని ప్రశ్నగా ఉందనేది అర్థమవుతుంది. స్థానిక సమరంలో పార్టీ గుర్తులు ఉండకపోవడంతో అభ్యర్థిపై పూర్తిస్థాయిలో విజయానికి ఆధారపడి ఉంటుంది. పలు మండలాల్లో అధికార పార్టీకి టిఆర్ఎస్, బిజెపిపార్టీలుకూడా పూర్తిస్థాయిలో అభ్యర్థులను ఎంపిక చేసి గట్టిపోటీ ఇవ్వాలని ఆలోచనలో ఉన్నట్లు అర్థమవుతుంది. ప్రధాన పార్టీలు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తమ సత్తా చాటాలని ఉద్దేశంలోఉన్నారు. అందుకు డబ్బు,మద్యం ఏరులై పారిస్తారు అనేది స్పష్టంగా అర్థమవుతుంది.మండల ప్రజలు మాత్రం మద్యం డబ్బుకి ప్రలోభాలు చెందకుండా నీటి నిజాయితీ ఓట్లు వేయాలని గ్రామాభివృద్ధి పరచుకోవాలని కొన్నిపార్టీల నాయకులు అంటున్నారు. అయితే మండల ప్రజలు ఎటువైపు నిలబడతారో వేచి చూద్దాం. స్థానిక ఎన్నికలకు మండల ప్రజలు డబ్బులు ఉన్నవాడి కంటే క్యారెక్టర్ ఉన్న వాడే కావాలి ముంచేవాడి కంటే మంచి చేసే వాడిని ఎన్నుకుంటాం చదువు లేని వారిని ఎన్నుకొని ఇప్పటికే అభివృద్ధికి చాలా దూరంగా నిలిచామని చదువుకున్న పరిజ్ఞానం కలిగిన వారికి పార్టీతో సంబంధం లేకుండా వచ్చే డబ్బులకి ఆశపడకుండా ఓటు వేసి గెలిపించుకుంటామని పలు గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు అర్థమవుతుంది. గ్రామాల అభివృద్ధి వైపు తీసుక వెళ్ళగలిగే దమ్ముధైర్యం కలిగిన అభ్యర్థులే ముందుకు రావాలని దోచుకోవాలి.. దాచుకోవాలి.. అనుకునేవారు ముందు కొస్తే పరాజయం తప్పదని ప్రజలుహెచ్చరికలు జారీచేస్తున్నారు. సభ్యత సంస్కారం ఉన్నవాడినే రాజకీయాలకతీతంగా ఎన్నుకోవాలని గ్రామాల ప్రజలు భావిస్తున్నారు. అదేవిధంగా సర్పంచ్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండో విడత నామినేషన్ల పర్వం జిల్లాలో జోరుగా ప్రారంభమైంది. ఇప్పటికే మొదటి దశ సర్పంచులు వార్డ్ సభ్యుల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. మొదటి విడతలో నల్గొండ జిల్లాలో కనగల్ మండలం లోని తేల కంటి గూడెం, బచ్చన్న గూడెం బీసీ మహిళా రిజర్వేషన్ రావడంతో ఆ రెండు గ్రామాలను కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను ఏకగ్రీవంగా సర్పంచులుగా ఎన్నుకున్నారు, అదేవిధంగా చండూరు మండలం బంగారుగడ్డ గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ సమీనా కాసిం అనే అభ్యర్థి 73 లక్షల (మిగతా వార్త 2వ పేజీలో)

# సరిహద్దుల్లో తనిఖీలు ముమ్మరం

## జిల్లాలో ఎన్నికల చెక్ పోస్టులు ఏర్పాటు
## మద్యం, డబ్బు తరలింపుపై దృష్టి

**సూర్యాపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**

గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించెందుకు పోలీస్ శాఖ సరిహద్దు ల్లో నిఘా ను కట్టుదిట్టం చేసింది. ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు మద్యం ఇతర సామాగ్రిని జిల్లాలోకి అక్రమంగా రవాణా కాకుండా పోలీసులు ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతోతనికీలు ముమ్మరంగా చేపడుతున్నారు. జిల్లాలో మూడు దశల్లో డిసెంబర్ 11,14,17తేదీల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే మొదటి విడత నామినేషన్ల పర్వం ముగిసి రెండో విడత నామినేషన్ల పర్వం కొనసాగుతుంది. ఈ నేపథ్యం లో జిల్లాలో ఎలాంటి అవాంచనీయ ఘటన లు, అక్రమాలు జరగకుండా పోలీస్ బందోబస్త్ తనికీలు నిర్వహిస్తున్నారు.

**సరిహద్దుల్లో చెక్ పోస్టులు..**

. జిల్లాలోని కోదాడ రామాపురం, మఠంపల్లి, దొండపాడు, తిరుమలగిరి, కుంటిపల్లి, టేకుమట్ల, మామిళ్ళ గూడెం, గ్రామాల వద్ద జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. అదే విదంగా కోదాడ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామాలకు వెళ్లొచ్చు. అంతరాష్ట్ర చెక్ పోస్టులు సైతం ఏర్పాటు చేశారు. ఒక్కో చెక్ పోస్ట్




ల్లో రెవిన్యూ ఇన్ స్పెక్టర్, జూనియర్ అసిస్టెంట్, జిపివోలు ఇద్దరు, మరో ఇద్దరు ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, వీడియో గ్రాఫర్లు విధులు నిర్వహిస్తున్నారు. అలాగే మండలాల పరిధిలోని ఎస్ ఐలు పోలీసులు సైతం విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. డ్రంకెన్ డ్రైవ్ తో పాటు అక్రమాలపై దృష్టి సారిస్తున్నారు.

**ప్రజలు సహకరించాలి : నరసింహ ఎస్పీ**

. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలి. అక్రమ రవాణా, నగదు పంపిణి, మద్యం సరఫరా వంటి చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు. అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి.

# ఎన్నికల్లో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ ఆఫీసర్లు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఫేస్-2 రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని రిటర్నింగ్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు రిటర్నింగ్ ఆఫీసర్ కు పూర్తి బాధ్యత ఉంటుందని, అభ్యర్థి రోజు వారి ఎన్నికల ఖర్చు వివరాలను తనిఖీ చేయడం, వివరాలు ఇవ్వడంలో విఫలమైతే వారికి నోటీసులు జారీ చేసే అధికారం, మండల కేంద్రం నుండి పోలింగ్ మెటీరియల్ సర్పంచ్, వార్డు పోలింగ్ కేంద్రానికి, పి ఓ కి అందచేయాలని మీకు సంబంధించిన గ్రామపంచాయతీలో పోలింగ్ స్టేషన్ ఏర్పాట్లు, ఇతర పోలింగ్ ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఓటర్లకు బిఎల్ఓ ద్వారా ఫోటో ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందిని పోలింగ్ స్టేషన్ కు పంపించడం సామాగ్రి సరఫరా, పోలింగ్ సమర్థవంతంగా పర్యవేక్షించడం, పై అధికారులకు నివేదికలు పంపించాలని సూచించారు. పోలింగ్ (మిగతా వార్త 2వ పేజీలో)

# రైతుల సేవలో పేట మార్కెట్ కమిటీ..

**ఇటీవల రూ.5లకే అన్నపూర్ణ భోజన పథకం ప్రారంభం..**
**నేడు ఉచిత అల్పాహారం పంపిణీ కార్యక్రమం ప్రారంభం..**
**మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వసతుల కల్పన..**
**రూ.3.75 కోట్లతో ప్రణాళికలకు సిద్ధం..**



సూర్యాపేట ప్రతినిధి మేజర్ న్యూస్ః మార్కెట్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి, రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.సోమవారం మార్కెట్ యార్డులో రైతులకు లయన్స్ క్లబ్ సూర్యాపేట వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రైతుబంధు, ఉచిత కరెంట్, రైతుబీమా, కొనుగోలు కేంద్రాలు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నది. దీంతో రైతులకు వ్యవసాయంపై ఆసక్తి పెరిగి పంటలు సాగు చేస్తున్న వారి సంఖ్య పెరిగిపోయింది. సూర్యాపేట చుట్టు పక్కల గ్రామాల రైతులు తమ ధాన్యాన్ని, పంటలను అమ్ముకోడానికి మార్కెట్‌కు తెల్లవారుజామున వస్తుంటారు. అలాంటి వారికి ఇబ్బందులు కలుగకుండా మార్కెట్ కమిటీ ప్రణాళిక పరంగా సౌకర్యాలు కల్పిస్తున్నది.మార్కెట్ కమిటీ పాలక వర్గం ముందడుగు వేసి రైతులు, హమాలీలకు ఇటీవల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసింది. ఈ శిబిరంలో బీపీ, షుగర్ వంటి తదితర పరీక్షలు నిర్వహించి రిపోర్ట్‌లనుఅందజేశారు. అవసరమున్న వారికి మందులు, మాత్రలు, పంపిణీ చేశారు. మార్కెట్‌కు చుట్టు పక్కల గ్రామాల రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోడానికి వస్తుంటారు. తెల్లవారుజామున వచ్చి రాత్రి వరకు ఉంటారు కాబట్టి వారి ఎలాంటి ఇబ్బంది కలగకుండా మధ్యాహ్నం రూ.5లకే నాణ్యమైన భోజనం పెటాలని నిర్ణయం తీసుకున్నది.సూర్యాపేట మార్కెట్‌కు వచ్చే రైతులకు ప్రధానంగా తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు చేసింది. మార్కెట్ పరిసర ప్రాంతంలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఈ సౌకర్యాలు ఏర్పాటు చేసింది. ప్రతి సోమవారం నుండి శనివారం వరకు రూ.5లకే అన్నపూర్ణ భోజనం అందిస్తున్నది.రూ.3.75 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆధునీకరణ, సిసి కెమెరాలు, మరుగుదొడ్ల ఆధునీకరణ, పశువుల సంతలో తదితర ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ధాన్యం, ఇతర పంట ఉత్పత్తులను తీసుకొచ్చే కర్షకులు రోజంతా యార్డులోనే ఉంటారు. ఒక్కోసారి రాత్రిపూట కూడా అక్కడే ఉండాల్సి వస్తుంది. దీంతో యార్డుకి దగ్గరల్లో ఉన్న క్యాంటీన్లు, హొటళ్లకు వెళ్లి టిఫిన్, భోజనాలు చేస్తారు. కనుక అలంటి పరిస్థితి రాకూడదనే ఉద్దశ్యంతో కమిటీ ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## సర్పంచ్ పీఠానికి భలే క్రేజ్

(మొదటి పేజీ తరువాయి)

రూపాయల వేలంపాటలో దక్కించుకున్నారు దీంతో బంగారు గడ్డ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నికయింది. నార్కట్ పల్లి మండలం దాసరి గూడెం సర్పంచ్‌గా 35 లక్షలు వేలంపాడి ఏకగ్రీవంగా పాల వెంకట రెడ్డి అనే వ్యక్తిని సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ గ్రామంలో దేవాలయ నిర్మాణానికి ఇతర ఖర్చులకు వేలం పాడిన డబ్బులను ఖర్చు చేయనున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఏదేమైనప్పటికీ మొదటి విడత సర్పంచుల నామినేషన్ లో నలుగురు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమాచారం. రెండో విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్లు జోరుగా సాగుతున్నాయి. రెండో విడుదల కూడా ఏకగ్రీవాలు ఎన్ని గ్రామ పంచాయతీలు అవుతాయో వేచి చూడాల్సిందే. ఏదేమైనప్పటికీ గ్రామాల్లో పల్లెపోరు రసవత్తరంగా మారాయి. మొదటి విడత పూర్తయి రెండో విడత నామినేషన్ల జోరు ఉపందుకుంది.

## ఎన్నికల్లో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

జరిగేటప్పుడు ఏదైనా అనుకోని సమస్య ఎదురైతే వాటిని పరిష్కరించాలని కౌంటింగ్ ప్రదేశం, పోలీస్ సిబ్బంది, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు, ఫలితాలు ప్రకటించుట, ఉప సర్పంచ్ ఎన్నిక, ధ్రువపత్రాల పంపిణీ, వ్యయాన్ని పర్యవేక్షించటం, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ సంబంధిత విధులు రిటర్నింగ్ ఆఫీసర్లు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పూర్తిగా చెక్ లిస్ట్ ప్రకారం బాధ్యతలు నిర్వహించాలని, ఎలాంటి పొరపాటు జరిగినచో ఎన్నికలపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని కోల్పోవడం జరుగుతుందని, ప్రజాస్వామ్య బద్ధంగా, బాధ్యతయుతముగా ఎన్నికల విధులు నిర్వహించి సూర్యాపేట జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేయడం మీ అందరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డిఏపిడివివి అప్పారావు, డీఎఫ్ఓ సతీష్, ట్రైనర్లు రమేష్, వెంకటేశ్వర్లు,రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వైన్ షాపులు ప్రారంభం
## ఎమ్మెల్యే ఆదేశాలతో ఊరి బయటే ఏర్పాటు

**మునుగోడు,మేజర్ న్యూస్:**మునుగోడు నియోజకవర్గం లో వైన్ షాపుల నిర్వహణ విషయంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనల ప్రకారమే మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు నియో జకవర్గ వ్యాప్తంగా సోమవారం ఊరిబయటే వైన్‌షాపులను ప్రారంభించారు. మద్యం షాపులకు కొత్తగా టెండర్లు వేసే సందర్భంలోనే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మద్యం షాపులు దక్కించుకునే యజమానులకు బెల్ట్ షాపులు నిర్వహించొద్దని సిండికేట్ అవ్వకూడదని, ఊరి బయటే మద్యం విక్రయాలు జరపాలని, పర్మిట్ రూంలకు అనుమతించొద్దని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలు సూచనలు చేశారు. వీలైతే స్థానికంగా ఉన్న వ్యక్తులే మద్యం టెండర్లు వేసి దక్కించుకునేలా ప్రోత్సహించారు. మద్యం టెండర్ల డ్రాలో కొన్ని మద్యం షాపులు స్థానికులు మరికొన్ని స్థానికేతరులు దక్కించుకున్నారు.మద్యం షాప్ టెండర్లు దక్కించుకున్న యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించినారు .మద్యానికి బానిసైఅనారోగ్యాలకు గురై ప్రజలుచనిపోతున్న సంఘటనలు చూసి చలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బెల్ట్ షాపులను నిర్మూలించారు.కొత్తగా మద్యం టెండర్ల ప్రక్రియ మొదలవగానే టెండర్ల ప్రక్రియలోనే మునుగోడులో మద్యం షాపుల నిర్వహణ, మద్యం నియంత్రణపై సూచనలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు. మునుగోడులో మద్యం షాపులు నిర్వహించాలనుకునే వాళ్ళు తాము సూచించిన పద్ధతిలోనే నిర్వహించాలని బహిరంగంగా చెప్పారు. ప్రజలను ఆరోగ్యంగా, ఆర్థికంగా చిన్నబిన్నం చేస్తున్న మద్యం అధిక తాగుడుకు కళ్లెం వేయడానికి మద్యాన్ని నియంత్రించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యే నిర్ణయానికి మద్యం షాపుల యజమానులు తోడ్పాటును అందిస్తూ మద్యం షాపులను నిర్వహించడానికి ముందుకొచ్చారు.

## గుర్రంపోడ్‌లో ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం



గుర్రంపోడ్, మేజర్ న్యూస్: గుర్రంపోడ్‌లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ను పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ఇన్‌చార్జ్ ఉపాధ్యాయురాలు విధ్లాని శీతల్, ప్రిన్సిపాల్రాగిణి నాయకత్వంలో విజయవంతంగా జరిగింది.ప్రపంచ ఎయి డ్స్ దినోత్సవ ప్రాధాన్యతను వివరించే అవగాహన ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. హెచ్ఐవి ఎలా వ్యాపిస్తుంది, దాని నుండి రక్షణ మార్గాలు, అందుబాటులో ఉన్న చికిత్సలు, అలాగే బాధితుల పట్ల మనోభావాలు మార్చుకోవాల్సిన అవసరం వంటి ముఖ్యాంశాలను నిపుణులు వివరించారు. విద్యార్థులు ఎయిడ్స్ అవగాహనపై నాటికలు, పోస్టర్లు, నినాదాలు ప్రదర్శించి సందేశాన్ని విస్తృతంగా చేరవేశారు. సందేహాలు నివృత్తి చేసుకునే ఇంటరాక్టివ్ సెషన్ కూడా నిర్వహించారు.

## గెలిపించండి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతా
## -మొగిలిచర్ల సీతారాములు



**మునగాల,మేజర్ న్యూస్:** మునగాలమండలం పరిధిలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందినసిపిఎం పార్టీ అభ్యర్థి బలపరిచిన.మొగిలిచర్ల సీతారాములు సిపిఎం పార్టీగా అభ్యర్థిగాగ్రామ ప్రజలు అండదండలతో ఉంటారని, సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తూ మీ అండదండలు ఎప్పటికీ నన్ను ఎల్లవేళలా కాపాడతాయని..గ్రామ ప్రజల్ని ఎప్పటికీ కంటి రెప్పలా కాపాడుకుంటానని కోరుకుంటున్నానన్నారు.

## మాలే సతీష్ రెడ్డికి ఘన సన్మానం..



**హాలియా, మేజర్ న్యూస్ః**హాలియా రామాలయంలో అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేసిన ఎన్నారై మాలే సతీష్ రెడ్డిని శాలువాలతో సన్మానించిన హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి, ఎస్ఐ బండి సాయి ప్రశాంత్, కాంగ్రెస్ మండల పార్టీమండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కార్యక్రమంలో గురుస్వామి మేడేపల్లి మోహన్ రావు, వర్గాల సుధాకర్ రెడ్డి, రిమ్మలపూడి రామకృష్ణ, ఆంజనేయులు మంద నర్సిరెడ్డి, శ్రీనివాసరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిగా గుండెబోయిన కళావతి



**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:** త్వరలో జరగనున్న గ్రామపంచా యతీ సర్పంచుల ఎన్నికలలో భాగంగా గుర్రంపోడ్ మండలంలోని పోచంపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోచంపల్లి గ్రామానికి చెందిన గుండెబోయిన కళావతి సత్యనారాయణను పార్టీ సభ్యుల సమక్షంలో సమిష్టిగా నిర్ణయించి బలపరిచినట్లు పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైరు సైదులు ముదిరాజ్ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ..త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో తాము సమిష్టిగా నిర్ణయించిన కాంగ్రెస్ అభ్యర్థి గుండెబోయిన కళావతి సత్యనారాయణను పోచంపల్లిలో భారీమెజారిటీతో గెలిపించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘ జిల్లా అధ్యక్షునికి సన్మానం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ జిల్లా అధ్యదక్షులుగా రెండోసారి చౌటుప్పల్ పురపరిధి లక్కారం గ్రామచెందిన పాశం సంజయ్ బాబు ఇటీవల నియమితులయ్యారు.ఈ సందర్భంగా సోమవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ఆయనను కాంగ్రెస్ నేతలుశాలువాతో ఘనంగాసత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, పుర మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, పట్టణ, మండల అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్,బోయ దేవేందర్,మొగుదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

# సర్పంచ్ పీఠం ఎవరిది..!

### అసంతృప్తి వాదులతో అంతర్యుద్ధానికి సై
### పార్టీ పెద్దలకు తలనొప్పిగా మారిన బుజ్జగింపులు
### కనుమరుగవుతున్న ఏకగ్రీవ ఎన్నిక



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** గ్రామానికి సర్పంచ్ లేక దాదాపు రెండు సంవత్సరాలు పూర్తవుతుంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో స్థానిక సంస్థల్లో సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు పోటా పోటీగా నామినేషన్ వేసిన పరిస్థితి. ఇక ఒకే పార్టీ నుండి అభ్యర్థులు సైతం ముగ్గురు నలుగురు నిలబడడంతో అసలు సమస్య అప్పుడే మొదలైందని చెప్పాలి. నాకు ప్రజల నుండి మద్దతు ఉంది నేను నిలబడతానని ఒకరు నాక్కూడా మద్దతు ఉందని ఎవరికి వారే గ్రామాలలో నామినేషన్ వేసి రంగంలోకి దిగి ప్రచారం మొదలుపెట్టారు. ఇక ఒకే పార్టీ నుండి రెండు మూడు నామినేషన్ వేయడంతో పార్టీ పెద్దలు అభ్యర్థులను బుజ్జగించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ నెల మూడో తారీకు మధ్యాహ్నం మూడు గంటల లోపు నామినేషన్ల ఉపసంహరణ ఉండడంతో ఆయా పార్టీలకు సంబంధించిన పెద్దలతో సంప్రదింపుల పరంపరం జోరుగా కొనసాగుతున్నాయి. కొన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించి ఆయా పార్టీలకు చెందిన పెద్దలు బుజ్జగించిన గాని నేను రెబెల్స్ గా వేస్తానని చాలా గ్రామాల అభ్యర్థులు చెప్పుకొస్తున్న పరిస్థితి నెలకొంది. జన బలం, అంగ బలం ,ధన బలం కలిగిన అభ్యర్థులు స్థానిక సర్పం చ్ ఎన్నికల్లో తామే విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఇక అసంతృప్తి వాదులతో సొంత పార్టీలకు సంబంధించి అంత ర్యుద్ధం తప్పదనే సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే బలమైన అభ్యం ర్థులు గ్రామాలలో గడపగడపకు ప్రచారాన్ని మొదలుపెట్టి యువతను మంచిగా చేసుకొని మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. కొన్ని గ్రామాలలో ఏకగ్రీవం చేసే దిశగా పార్టీ పెద్దలు ప్రయత్నించిన అది విఫలమవుతుందని చెప్పాలి. నిజా నికి మద్యం డబ్బు వృధా కాకుండా గ్రామ పెద్దలంతా కలిసి ఒకేమాటమీద ఉం టే ఏకగ్రీవం సాధ్యమవుతుంది. ఆదిశగా కొంతమంది అభ్యర్థులు ఆలో చిస్తు న్నట్లు సమాచారం. ఏదిఏమైనా గ్రామాలలో నూతనపాలకవర్గం కొలువు తీరని ఉంది.

## ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** ఏకాదశి పర్వదినం సందర్భంగా సోమవారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో లక్ష్మీ నరసిం హులకు లక్ష పుష్పార్చన ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ప్రధా నా లయం లోని ముఖమండపంలో నయన మనోహరంగా అలంకరించిన ఉత్సవ మూర్తులకు వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ సహస్రనామలతో లక్ష పుష్పార్చన అత్యంత వైభవంగా చేపట్టారు.పాంచ రాత్ర ఆగమ శాస్రోక్తంగా లక్ష్మీ నరసింహుడికి వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన నిర్వహిం చారు.లక్ష పుష్పార్చన విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు తెలియజేసారు. లక్ష పుష్పార్చనలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 24,41,558/-

## అత్యవసర సమయంలో రక్తదానం ప్రాణదానం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** ప్రమాద సమయంలో, చికిత్స సమయంలో ఎంతోమందికి రక్తదానం ప్రాణదానం అవుతుందని చౌటుప్పల్ ఏసిపి పట్టొళ్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం పుర పరిధి దివిస్ పరిశ్రమలో జనరల్ మేనేజర్ సత్య చంద్ర దేవి వర్ధంతి పురస్కరించుకొని ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంని చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మసూదన్ రెడ్డి సిఐ జి మన్మథకుమార్ లో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు.శిబిరంలో సుమారు 515 మంది దివిస్ ప్రతినిధులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. హైదరాబాద్ చెందిన అరోహి, ఆదిత్య రక్తదాన కేంద్రాలకు, నీలోఫర్ ఆసుపత్రి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి అందజేశారు. కార్యక్రమంలో దివిస్ వైస్ ప్రెసిడెంట్స్ ఎస్ రామకృష్ణ,హేమంత్ కుమార్, పి శ్రీనివాస్, జనరల్ మేనేజర్ పి సుధాకర్ జి బాలకిషోర్, డాక్టర్ దయాకర్ లైసెన్ ఆఫీసర్ కిషోర్ కుమార్ శివప్రసాద్ రక్తదాన కేంద్రాల వైద్యులు, ఆర్కేసి ప్రతినిధులు సావిత్రి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల మహా ధర్నాను విజయవంతం చేయాలి



**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సమస్యలపై డిసెంబర్ 3వ తేదీన హైదరాబాదులోని సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే మహా ధర్నా కు జర్నలిస్టులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే (ఐ జేయు) నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త అక్రిడేషన్ కార్డులు, ఆరోగ్య బీమా, ఇంటి స్థలాలు తదితర సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన జర్నలిస్టుల సమస్యలు తీర్చలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. డిసెంబర్ 3వ తేదీన జరిగే మహా ధర్నాకు జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు లందరూ తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పాకాల నరసింహ, టీకే ప్రకాష్, రాజు, రవి, అప్పారావు, శ్యామ్, శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యువత శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ముఖ్యం



**మునుగోడు, మేజర్ న్యూస్:** యువత శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ముఖ్యం అని మునుగోడు ఎస్సై ఇరుగు రవి అన్నారు. మండల కేంద్రం లోని యువ క్రీడాకారులకు సోమవారం ఆయన ప్రోత్సాహకరంగా జెర్సీలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు మునుగోడు పోలీస్ శాఖ ముందడుగు వేసిందన్నారు. క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించడంతో పాటు సమాజంలో శ్రమ, ఆరోగ్యం వంటి విలువలను నేర్పుతాయని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడాపరంగాను రాణించాలని సూచించారు.మునుగోడు యువతను క్రైమ్ నుండి దూరంగా ఉంచి మంచి దారిలో నడిపించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పోలీస్ శాఖ ఎప్పుడూ యువతకు అండగా ఉంటుందన్నారు .ఈ కార్యక్రమంలో యువకులుపెరుమాండ్ల ప్రణయ్ కుమార్, మునగాల రాజు, పాలకూరి సాయి, నకరికంటి వెంకన్న, బోడరాజు, మేకల శరత్, దోమలపల్లి సతీష్, రాము, మీనాజ్, నితిన్, ఖాసిం, కొమ్ము సాయి, సందీప్, ధనుష్, రవి, బాలరాజు, శ్రీకాంత్ తదితర యువకులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన క్రీడోత్సవాలు



**ఆలేరు, మేజర్ న్యూస్:** పీఎం శ్రీ పథకం ఆధ్వర్యంలో ఆలేరు పాఠశాలలో నిర్వహిస్తున్న ఇంట్రాముురల్ క్రీడోత్సవాలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ ప్రారంభోత్సవానికి మండల విద్యాధికారి శ్రీమతి ఎర్ర లక్ష్మీ,పాఠశాల ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ సత్యనారాయణ రెడ్డి లు ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు.పీఎం శ్రీ కాంపిటీషన్స్ ఇన్‌చార్జ్ గడసంతల మధుసూదన్ మార్గదర్శకత్వంలో కార్యక్రమం నిర్వహించబడింది.విద్యార్థులు కబడ్డీ,ఖోఖో, వాలీబాల్,ఫుట్‌బాల్‌తో పాటు 100 మీటర్ల పరుగు,లాంగ్ జంప్,షాట్‌పుట్ వంటి అథ్లెటిక్స్ విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అండర్ -17 బాల, బాలికల విభాగాల్లో ఈ పోటీలు జరుగుతున్నాయి.ఈ పోటీలు సోమవారం ప్రారం భమై నేటి ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రీటా,కవిత,మధు,సంపత్,మల్లేశ్,అలాగే ఉపాధ్యాయులు మేఘరాజు,వెంకటేష్,శ్రీధర్,నరేంద్ర స్వామి,సైదులు,మల్లేశ తదితరులు పాల్గొన్నారు.

## తాటిపాముల సర్పంచ్ అభ్యర్థిపచారం



**తిరుమలగిరి మేజర్ న్యూస్:-** తాటిపాముల గ్రామ బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన ఐల ఉపేందర్ సోమవారం గ్రామంలోని దుర్గామాత గుడి దగ్గర పూజలు నిర్వహించి ప్రచారన్ని ప్రారంభించారు. ఐల ఉపేందర్ ను బారి మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కారుపోతుల అంజయ్య,మాజీ ఎంపీటీసీ కోర్నా ప్రవీణ్,మాజీ ఉపసర్పంచ్ నాయిని మల్లయ్య,జిల్లా నాయకులు ఎర్ర శ్రీను,బిఆర్ఎస్ పార్టీ యూత్ సూర్యాపేట జిల్లా నాయకులు దయా యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు కోటగిరి నరేష్,నాయిని ఉపేందర్,భూపతి కొమురయ్య,యమాగాని అవిలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా సైదులు నామినేషన్



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మం డల పరిధిలోని సోమవారం రేపాల క్లస్టర్ కేంద్రంలో విజ యంరాఘవపురం గ్రామ సర్పంచ్ అభ్య ర్థి గా సోమపంగు సైదులు,నామినేషన్ వేయడం జరిగినది, రేపాల గ్రామ పంచా యతీ కార్యా లయం లో ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాల ను సమర్పిం చిన అనంతరం సోమపంగు సైదులు, మాట్లాడుతూ విజయ రాఘవపురం గ్రామ సర్పంచి అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నా గెలుపు కోసం అందరూ సహకరించి రాజకీయ పార్టీలకతీతంగా గ్రామ ప్రజలు సహకరించి నా గెలుపు కోసం కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్ కుమార్, బిట్టు ప్రభాకర్ పాల్గొన్నారు.

# బుద్ధవనములో ధ్యాన కార్యక్రమం

**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ పర్యాటక బౌద్ధ కేంద్రం బుద్ధవనములో ప్రతి ఆదివారం ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుద్ధ వనం మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో దమ్మ నాగర్జున విపష్యన కేంద్రం వాలింటర్ల చే ఈ ధ్యాన శిక్షణా తరగతుల కార్యక్రమం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 11: 30 నిమిషముల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి 3.30 నిమిషముల వరకు ధ్యాన తరగతులు నిర్వహిస్తామన్నారు.ధ్యానం చేసుకునేవారు కేటాయించిన సమయంలోపు ధ్యాన మందిరంలోకి చేరుకొని, ధ్యానం ముగిసేవరకు ఉండాలని, ఈ అవకాశాన్ని బుద్ధవనం సందర్శకులు వినియోగించుకోవాలని వారు కోరారు.ధ్యాన మందిరంలో ధ్యాన కార్యక్రమం కొనసాగుతున్నంతసేపు సందర్శకులు, బుద్ధవనం లోని ఇతర ప్రదేశాలను, సందర్శించాలని, ధ్యానం జరిగే 30. నిమిషాలు మాత్రమే మహస్తూపం లోనికి సందర్శకులను అనుమతించరని ఈవిషయంలో సందర్శకులు సహకరించాలని కోరారు.



## పనిచేసేతత్వం నిబద్ధతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు



మోత్కూర్, మేజర్ న్యూస్: నమ్మకం,నిబద్ధతో పనిచేసే తత్వం లాంటి లక్షణాలే భారతీయులకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించిందని కళాశాల పూర్వ విద్యార్థి డిఎస్పి కొత్త బాలకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎయిడ్స్ పై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. దేశంలో బలమైన విద్యా వ్యవస్థ పునాదుల కారణంగానే అభివృద్ధి చెందిన దేశాలలో అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉన్నారని మైక్రోసాఫ్ట్, గూగుల్ తదితర సంస్థల కు భారతీయులు సారథ్యం వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ పట్ల చులకన భావం తగదన్నారు. విద్యార్థులు తాము ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, ఉన్నత శిఖరాలకు ఎదిగి కన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రంలక్ష్మినర్సింహారెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో యువత మాదక ద్రవ్యాల బారినపడి తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల కు బానిస అయిన వారికి శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గి అన్ని రకాల జబ్బులు ప్రధానంగా చికిత్స లేని ఎయిడ్స్ లాంటి జబ్బులు త్వరగా సంక్రమించే అవకాశం ఉందని, అలాంటి వ్యాధుల పట్ల అవగాహన పెంచుకొని తమ వంతుగా విద్యార్థులు ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎం పరశురాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె నర్సింహారెడ్డి, సిహెచ్ లింగస్వామి, సిహెచ్ అంజయ్య, లెక్చరర్లు పి ఈశ్వరరావు, బి నర్సింహ, వై నర్సిరెడ్డి, ఎం సుజాత, డి మంజుల, సతీష్, కె శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన నూతన వైన్ షాపులు



**ఆలేరు,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో రైల్వే గేట్ వద్ద లక్కీ డ్రాలో కేటాయించబడిన వెంకటేశ్వర వైన్స్ ను సోమవారం ప్రారంభించారు.వైన్స్ నిర్వాహకుడు మొరిగాడి మౌర్య మాట్లాడుతూ అన్ని రకాల ప్రీమియం బ్రాండ్లు,అతి చల్లని బీర్లు అందుబాటులో ఉంటాయని, నాసిరకం బ్రాండ్లు తమ వద్ద లేవని తెలిపారు.పర్మిట్ రూమ్‌ను పూర్తిగా పునరుద్ధరించి శుచి శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఆలేరులో నెంబర్ వన్ వైన్ షాపుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మొరిగాడి బొందయ్య, మొరిగాడి బాలయ్య,పేరబోయిన పెంటయ్య,బాబురావు,ఎల్.ఐ.ఎగ్గిడి శ్రీశైలం,పులిపాక గోపాల్,పేరబోయిన నరసింహ,మహేందర్, సంపత్,స్థానిక నాయకులు,గౌడ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన పైళ్ల పద్మా మోహన్ రెడ్డి

**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన పైళ్ళ పద్మా మోహన్ రెడ్డి బిజెపి సిపిఎం బలపర్చిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సోమవారం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి నామినేషన్ వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి వివిధ రంగాలలో అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని, అంతేకాకుండా గ్రామ అభివృద్ధి కోసం తన వంతు సహకారం కూడా అందిస్తానని పేర్కొన్నారు. ఆమెతోపాటు వార్డు మెంబర్లు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఎజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి, బద్దం సంజీవరెడ్డి, ముడుపు రాంరెడ్డి, బుచ్చిరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, చీరిక శ్రీశైలం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీ



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**అడ్డంకులను అధిగమిద్దాం – ఎయిడ్స్ ప్రతిస్పందననీ మారుద్దాం అనే నినాదంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ ఎన్.అంజయ్య గౌడ్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదని అంటించుకు నే వ్యాధి అని అన్నారు.సురక్షితం కాని లైంగిక సంపర్కం వలన, సురక్షితం కాని రక్త మార్పిడి వలన ఎయిడ్స్ వ్యాధి వస్తుందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిని ద్వేషించాలి కానీ, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులని కాదని కోరారు.ఎవరైనా హెచ్ఐవి వైరస్ వ్యాధి బారిన పడితే ఎఆర్టి సెంటర్ లో మందులు వాడి జీవిత కాలం పెంచవచ్చునని తెలిపారు. రక్త పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైన్ డాక్టర్ అభిలాష్, సూపర్వైజర్ వెంకటరమణ సెక్రటరీ నాగేశ్వరరావు,ఏఎన్ఎమ్స్ కవిత, విజయ, అంజలి,అరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు అంజమ్మ జయమ్మ ఉపేంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగుతున్న నామినేషన్లు



**మునగాల, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా ఉన్న 22 గ్రామాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల పర్వం జోరుగా కొనసాగుతుంది, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులమధ్య తీవ్ర పోటీ నెలకొంది , ప్రధానంగా మునగాల సర్పంచ్ అభ్యర్థి జనరల్ మహిళ కావడంతో పార్టీలో ఉన్న ఇద్దరు ముఖ్య నేతలు సర్పంచి కోసం పోటీ పడుతున్నారు. ఇద్దరు నామినేషన్ వేయడంతో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఈ విషయం తలపోటుగా మారింది విత్ డ్రా వరకు ఎవరు బరిలో నిలబడతారో వేచి చూడాల్సి ఉంది. ఇద్దరూ సర్పంచ్ బరిలో ఉంటే,బిఆర్ఎస్ పార్టీ బలపరిచే సర్పంచ్ అభ్యర్థికి మేలు జరుగుతుందని పలువురు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించుకుని వ్యాధిని అరికట్టాలి




**ఆలేరు, మేజర్ న్యూస్:** ప్రాణాంతకమైన ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరం అని ఎన్సీసీ అధికారి దూడల వెంకటేశ్ అన్నారు.సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఆలేరు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు,ఎన్సీసీ కాడెట్ల కోసం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత ముఖ్యంగా టీనేజ్‌వర్గం ఎయిడ్స్ వ్యాధి గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉంటేనే సమాజంలో చైతన్యం పెరుగుతుందని,అందరూ కలసి పనిచేసినప్పుడే వ్యాధిని అరికట్టగలమని పేర్కొన్నారు.నిశ్శబ్దాన్ని ఛేదించాలి,ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకోవాలి అని పిలుపునిచ్చారు.పాఠశాల ఇంచార్జి హెచ్ఎం రావుల సత్యనారాయణ రెడ్డి,ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి సైదులు మాట్లాడుతూ ఆరోగ్యం ప్రతి మనిషి హక్కు అని,ఎయిడ్స్ వంటి మహమ్మారులను ఎదుర్కోవాలంటే విద్యార్థుల్లోనే చైతన్యం మొదలుకావాలని సూచించారు.ముందగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు నరేంద్ర స్వామి,జిత్త సైదులు,పరమేష్,శంకర్ రెడ్డి,మేఘరాజు,శ్రీదర్,మల్లేశం పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్య 16వ వర్ధంతి



**గుండాల, మేజర్ న్యూస్:** తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు పోలీస్ కిష్టయ్య 16వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గుండాల మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నాగార రమేష్ మాట్లాడుతూ ఇలాంటి ఉద్యమకారుల చరిత్ర నేటి తరానికి తెలియవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ కోసం తన ప్రాణాలు అర్పించిన వీరులను గుర్తుచేసుకునే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలి అన్నారు రాజకీయాలకు అధికంగా ఇలాంటి ఉద్యమ నాయకుల గురించి అతనికి,నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ జిల్లా ముదిరాజ్ సంఘం సభ్యులు పోతనబోయిన సత్యనారాయణ మండల ముదిరాజ్ యూత్ అధ్యక్షులు యాట రాజు పాల్గొన్నారు.

## దేవేందర్ రెడ్డి మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు



**బీబీనగర్,మేజర్ న్యూస్:** సిపిఎం బీబీనగర్ మండల కార్యదర్శివర్గ సభ్యులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కందాడి దేవేందర్ రెడ్డి అకాల మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నంపట్ల గ్రామంలో కందాడి దేవేందర్ రెడ్డి భౌతిక గాయానికి సిపిఎం మండల కమిటీ,జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో పూలమాలలువేసి ఎర్ర జెండా కప్పి ఘనమైన నివాళులు అర్పించి నారు. ఈ సందర్భంగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ కందాడి దేవేందర్ రెడ్డి సిపిఎం,సిఐటియు నాయకుడిగా అనేక ప్రజా ఉద్యమాలలో ముందుండి పని చేశారని అన్నారు.పేదల ఇండ్ల స్థలాలు ఇప్పియడంలో దేవేందర్ రెడ్డి పాత్ర కీలకమని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బట్టుపల్లి అనురాధ, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,బొల్లెపల్లి కుమార్, మామిడి వెంకట్ రెడ్డి,గాడి శ్రీనివాస్,పొట్ట యాదమ్మ,యుటిఎఫ్ జిల్లా నాయకులు సిలువేరు మహేష్,బొడ్డు కిషన్,బండారి శ్రీరాములు, ఓవల్దాసు హరికృష్ణ ,మునీశ్వర్ రెడ్డి, అంజయ్య, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల గిరిప్రదక్షిణలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** తెలంగాణ పవిత్ర పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం, అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈగిరిప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం వారు ప్రతి సంవత్సరం లాగే ఈసారికూడా అయ్యప్పస్వాములచే గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది అయ్యప్ప స్వామి మాలదరన భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అయిలయ్య అయ్యప్ప స్వాముల గిరిప్రదక్షిణాన్ని ప్రారంభించారు. వేలాదిమంది అయ్యప్ప స్వామి భక్తులు లక్ష్మీనరసింహస్వామి గోవిందా స్వామియే శరణమయ్యప్ప అంటూ మహా గిరిప్రదక్షిణంలో పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణంలో పాల్గొన్న భక్తులకు నేరుగా గర్భాలయా దర్శనాన్ని కల్పించారు ఆలయ అధికారులు. వచ్చే స్వాములకు కూడా స్వామివారి లడ్డు ప్రసాదాన్ని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాట్లాడుతూ..రాష్ట్ర నలుమూలల నుండి అయ్యప్ప మాల వేసుకున్న భక్తులు వేలాది సంఖ్యలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదక్షిణలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఇదేవిధంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ నుండి వచ్చి గిరిప్రదక్షిణలో పాల్గొన్న అయ్యప్ప స్వామి భక్తులకు గుట్ట ట్రస్టు అయ్యప్ప స్వాములు స్వామియే శరణమయ్యప్ప అని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరగంటి నరసింహ సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఆయనకు కాంగ్రెస్ మండల,గ్రామ నాయకులు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎల్లమ్మ ఆలయ చీరేటి వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, పెళ్లిట్ల రాజశేఖర్, రాయల శేఖర్, పాలకూరి సైదులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్ రెడ్డికి సన్మానం



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోనాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఏక గ్రీవంగా ఎన్నికైన చాడ భాస్కర్ రెడ్డిని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ సోమవారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దానావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దానావత్ భాస్కర్ నాయక్, జిల్లా ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,దత్తాయపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గొప్ప లింగా రెడ్డి,బీర కాయల అనీల్ కుమార్,ధ్యాన బోయిన బొందయ్య,దత్తాయపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి,జేరిపోతుల కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ ఎయిడ్స్ నివారణ దినోత్సవం




**కోదాడ,మేజర్ న్యూస్:** కోదాడలోని కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్.విభాగం ప్రోగ్రాం అధికారి వేములవెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సెమినార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రణబోతు పిచ్చిరెడ్డి, జంతుశాస్త్ర అధ్యాపకులు షేక్ ముస్తఫా ఎయిడ్స్ అంటురోగం కాదని, అంటించుకునే రోగమని అందుకే ఎయిడ్స్ రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యవంతమైన సమాజాన్ని యువత నిర్మించుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు అనంతరం ఎయిడ్స్ వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజేష్, ఎస్. గోపికృష్ణ, వి.బలభీమారావు,ఎం. రత్నకుమారి, బి. రమేష్ బాబు, జి.రవి కిరణ్, జి. వెంకన్న,పి. తిరుమల, ఈ.నరసింహారెడ్డి,ఎస్.కె.ఆరిఫ్, ఆర్.చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి,డి.ఎస్. రావు,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్,పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా బాలికల జట్టు ఎంపిక



**కోదాడ, మేజర్ న్యూస్:** హాలియాలో నాలుగో తేదీ వరకు జరగనున్న 51వ రాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా బాలికల జట్టు ను ఎంపిక చేసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి, నామ నాగేశ్వరరావు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు నేడుఉదయం 9 గంటలకు కోదాడ బస్టాండ్ లో రిపోర్ట్ చేయాలని వారు అన్నారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శెట్టి రామచంద్రరావు, కోశాధికారి మాతంగి సైదులు, జాయింట్ సెక్రెటరీ టి రమేష్ బాబు, అరేంజ్మెంట్ కమిటీ కన్వీనర్ బసవయ్య, శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

## ఘనంగా భగవద్గీత జయంతి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పాండవులు, కౌరవుల మధ్య జరిగిన కురుక్షేత్ర యుద్ధంలో ఎందరో యోధులు ప్రాణాలు కోల్పోయారని.. మహేశ్వర యోగాశ్రమం నిర్వాహకులు టిజి ఎస్ఆర్ టిసి డిపో ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ సోకం వెంకటేష్ జర్నలిస్ట్ వేమన కృష్ణ అన్నారు వీరవెల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ నిత్యానందగిరి(90) స్వాముల వారి ఆధ్వర్యంలో జరిగిన భగవద్గీత జయంతి కార్యక్రమంలో వారు. మాట్లాడుతూ అర్జునుడు సైతం మానసికంగా కుంగి పోయిన సమయంలో శ్రీకృష్ణుడు జీవిత రహస్యాన్ని, మన జన్మ కర్మ సిద్ధాంతాన్ని బోధించడంద్వారా అర్జునుడిలోమనోబలాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచాడని.. ప్రతి ఒక్కరూ భగవద్గీతను స్ఫూర్తి గా తీసుకోవాలన్నారు.

## తెలుగుదేశంలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ మండలం లోని దొరకుంట గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ నుండిచౌడం వెంకట్రామయ్య, శీలం వెంకన్న చాపల రాముడు పత్తిపాక శ్రీనివాస్ .పిట్టల సైదులు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి 50 కుటుంబాల వారు కోదాడ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జి ఓరుగంటి ప్రభాకర్ సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ కండువగప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరావు, ముంద్రా అప్పారావు, దొరకుంట గ్రామ శాఖ అధ్యక్షులు యాదయ్య పిట్ల శోభన్ బాబు, నరేష్, పాపయ్య, గోవింద్ శ్రీనివాస్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు సుందరీకరణకు శ్రీకారం



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపేట పెద్ద చెరువు అభివృద్ధికి కీలకమైన అడుగు పడింది. అమృత్ 2.0 కార్యక్రమం ద్వారా చెరువు సుందరీకరణ పనులకు ప్రభుత్వం మంజూరు చేసిన సుమారు ?3.14 కోట్లు వ్యయంతో చేపట్టబోయే పనులను సోమవారం నాడు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భూమిపూజ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఐలయ్య మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి,ప్రజావసరాల మెరుగుదల,చెరువుల పునరుద్ధరణ వంటి అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. బహదురుపేట పెద్ద చెరువు సుందరీకరణ పూర్తయ్యే సరికి ఆలేరు పట్టణానికి ఒక కొత్త అందం,మరింత ఆకర్షణీయమైన వాతావరణం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్,గ్రీన్ బెల్ట్,లైటింగ్,పార్కు అభివృద్ధి వంటి సౌకర్యాలను దశలవారీగా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ విభాగం ఎస్.ఇవెంకటేశ్వర్లు,డి.ఇ.ఇ మనోహర్,మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,ఏ.ఈ లోకేష్,పట్టణ ప్రజలు,స్థానిక నాయకులు పాల్గొ న్నారు. అధికారులు చెరువు పరిసరాలను పరిశీలించి,త్వరితగతిన నాణ్యమైన పనులు పూర్తి చేసేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని సూచించారు.

## గరిక సత్యనారాయణ నామినేషన్



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిక సత్యనారాయణ భారీ జన సందోహం మధ్య పట్టణ కేంద్రంలో ర్యాలీగా బయలుదేరి ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో ఒక్కసారి అవకాశం కల్పించండి నన్ను గెలిపించండి ఈ పట్టణ కేంద్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాను. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమపథకాలను అర్హులైన ప్రజలందరికీ అందే విధంగా చూస్తాను నన్ను ఆశీర్వదించండి అంటూ ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల నాయకులు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మాడ్గులపల్లి మండలంలోని తోపుచర్ల, ఇసుకబావి గూడెం, సిత్యాతండ, గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల కు గాను భారత రాష్ట్ర సమితి అభ్యర్థులుగా నన్నే పోయిన పార్వతమ్మ, తంగేళ్ల లలిత, రాయలపు ఉమాదేవిలు తన అనుచరులతో కలిసి అట్టహాసంగా నామినేషన్ లను ను దాఖలు చేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు నిమ్మల నవీన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ పిఎసిఎస్ చైర్మన్ జెర్రీపోతుల రాములు గౌడ్, లు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నమ్మిన ప్రజలను మోసం చేసి ఎన్నికలను వాగ్దానాలను విస్మరించిందన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రజల శ్రేయస్సు కోసం ప్రతిక్షణం అందుబాటులో ఉండి పనిచేసే బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నిమ్మల గోవిందమ్మ, గున్ రెడ్డి గోపాల్ రెడ్డి, వాంకుడోత్ సుధాకర్, వల్లపుదాస్ యాకోబు, టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం శ్యాంసుందర్ రెడ్డి, తంగెళ్ల సీతారాం రెడ్డి, టిడిపి నాయకులు షేక్ రసూల్, కట్టా అనంత రెడ్డి రెడ్డి, లతోపాటు షేక్ ఇమామ్ అలీ, షేక్ రహీం, షేక్ జావిద్, జిన్నా వెంకట్ రెడ్డి, రాయరపు జానకి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## చౌడంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దామెర సుధా నవీన్



నార్కట్ పల్లి, మేజర్ న్యూస్: నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చౌడం పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సుధా నవీన్ నామినేషన్ వేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఎంతో అభివృద్ధి. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ముందుకు సాగుతుంది. విద్యార్థులు, మహిళలు అన్ని రకాలుగా ముందుండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చౌడం పలిప్రజలతో మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి చేసి చూపెడతానని అభ్యర్థులను కోరుతున్నారు.

## ఎలా బ్రతకాలో నేర్పేదే భగవద్గీత..



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** మానవుడు ఎలా బ్రతకాలి అని నేర్పేదే భగవద్గీత అని పూజారి సతీష్ అన్నాడు. గీత జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..ఏ సమస్యకైనా భవద్గీతలో పరిష్కారాలు దొరుకుతాయని, కొంతమంది భవద్గీతను వక్రీకరించి విషాద సమయాల్లో పెట్టే విధంగా చూస్తున్నారు కానీ.. అది సరైనది కాదు అని అన్నారు. ప్రతి ఇంట్లో కూడా భగవద్గీత తప్పకుండా ఉండాలని. భవిష్యత్ తరాలకు భగవద్గీత ఆవశ్యకతను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ నలజాల రామారావు , గట్టి గొప్పల కృష్ణారెడ్డి , నాగేశ్వరరావు, మండాది వెంకయ్య భక్తులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిపిస్తే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా



**వలిగొండ, మేజర్ న్యూస్:** ప్రజలు ఆద రించి తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా రాష్ట్రస్థాయిలోనే నిలుపుతానని మండల పరిధిలోని కెర్చిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎమ్మె వెంకటేశం అన్నారు. సోమవారం వెలువర్తి క్లస్టర్ లో నామినేషన్ దాఖలు చేసి ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామ ఉపసర్పం చిగా పనిచేసిన అనుభవంతో గ్రామంలోని సమస్యలపై రాజీలేని పోరాటం చేసి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకాంంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఆయన తెలి పారు.ఆయనతోపాటు దయ్యాల బీరమ్మ,బర్మా గీత,వలమల్ల అమరేందర్,జువ్వ గాని కృష్ణ,కళ్లెం కృష్ణా రెడ్డి,దయ్యాల మంజుల, బండారి రాములు వార్డు సభ్య లుగా నామినేషన్ వేశారు.ఈ కార్యక్రమం లో గుణగంటి బాలరాజు,కళ్లెం సత్తిరెడ్డి,అచ్చిరెడ్డి,సుదర్శన్ రెడ్డి,పోల యాదయ్య,కందగట్ల సత్తిరెడ్డి,గుణగంటి సత్తయ్య,దయ్యాల ఐలయ్య,జువ్వగాని అంజయ్య,కళ్లెం నరసింహారెడ్డి,కోల వెంకటేష్,దయ్యాల ఐలయ్య పాల్గొన్నారు.

## చిక్కుల లింగయ్యకు నివాళులు



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్య తో చిక్కుల లింగయ్య మరణించగా వారి దశదిన కర్మ హాజరై చిత్రపటానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, నల్ల వెంకన్న, ఎల్లెందుల కిట్టు, సటుట సత్తయ్య, సాగర్ల సైదులు యాదవ్, బోయపల్లి నరసింహ గౌడ్ పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన వెంకట్ రెడ్డి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వడపర్తి ఎన్నికల క్లస్టర్ కార్యాలయంలో బి. ఎన్. తిమ్మాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎడ్ల వెంకట్ రెడ్డి నామినేషన్ దాఖలు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ కు సమర్పించారు.ఆయన మాట్లాడుతూ ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## టికెట్ నాదే అంటూ పోటాపోటీగా నామినేషన్లు

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ నార్కట్ పల్లి మండల వ్యాప్తంగా రాజకీయ వాతావరణ ఒక్కసారిగా వేడెక్కింది. మండలంలోని 29 గ్రామపంచాయతీలో సర్పంచ్ కుర్చీ కోసం అభ్యర్థులు పెద్ద ఎత్తున నామినేషన్ దాఖలు చేశారు. కొందరు ఎమ్మెల్యే మద్దతుతో మరికొందరు నామినేషన్ వేసి నామినేషన్ దాఖలు చేశారు. మండల వ్యాప్తంగా మేజర్ గ్రామపంచాయతీ అయినా నార్కట్ పల్లి సర్పంచ్ కుర్చీకి పోరు ఉధృతంగా మారింది. నార్కట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్న జేరిపోతుల భరత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్ దూదిమెట్ల సత్తయ్య యాదవ్,మరోసారి ఇద్దరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసి ఎమ్మెల్యే ప్రసన్నం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ఎమ్మెల్యే వద్ద బలబలాలు నిరూపించుకొని ప్రసనం చేసుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, సయోధ్య కుదరకపోవడంతో నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా మండల కేంద్రంలోని కొండపాకని గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ (మాజీ సర్పంచ్ ) కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్, తిరుగుడు నాగేష్ యాదవ్ కు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముందు నాకే టికెట్ కన్ఫామ్ చేశారని... లేదు లేదు నాకే టికెట్టు కన్ఫర్మ్ అయిందని నామినేషన్ దాఖలు చేశారు. ఇంతకు నార్కట్ పల్లి మండలంలో కానీ, కొండపాక గూడెం గ్రామంలో ఎవరికి పార్టీ ఆమోదం తెలుపుతున్న వేసి చూడాల్సిందే..

## బిఆర్ఎస్ అభ్యర్థిగా సుధాకర్



**గుండాల, మేజర్ న్యూస్:** గుండాల మండల బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట్ల సుధాకర్‌ను టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన పనులను సమర్థవంతంగా నిర్వహించి రాబోయే రోజుల్లో గ్రామ అభి వృద్ధికి తమ వంతు కృషి చేస్తానని నాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రజలందరికీ ఎల్లవేళలా రోడ్డుపైన ఉంటానని అన్నారు.

## పెంచికల్ దిన్నె గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలి



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా పెంచికల్ దిన్నె గ్రామం ఎస్సీ జనరల్ రిజర్వేషన్ కావడం వల్ల సర్పంచిగా పోటీ చేసే అవకాశం కల్పించాలని ఆ గ్రామానికిచెందిన టిడిపి మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య మంత్రి ఉత్త కుమార్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డిని కోరారు. గత శాసనసభ ఎన్నికల్లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి నాయకత్వంలో ఉత్తంకుమార్ రెడ్డి గెలుపు కోసం టీడీపీ మండల కమిటీ కృషి చేసిందని ఆయన గుర్తు చేశారు. టిడిపి పార్టీ సీనియర్ నాయకునిగా పెంచికల్ దిన్నె గ్రామ,మండల స్థాయిలో ఎన్నో కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న తనకు సర్పంచిగా పోటీ చేసే అవకాశం కల్పించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని ఆయన కోరారు.

## బిఆర్ఎస్‌లో చేరిక



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** తుంగతుర్తి మండల పరిధిలోని కాశితండా కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ జిలాని కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ నాయకత్వం లో బి ఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య బి ఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్. తునికి సాయిలు, జాని. సైదులు. వీరు ,మైబుబిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారికి తోమాల సేవ



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు సుగంధ భరితమైన పుష్పమాలలను పట్టు పితాంబరాములను ధరింపజేసి మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య వైభోత్సవ మండపంలో కి తీసుకొని వచ్చి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం అంగ రంగ వైభవంగా నిర్వహించారు అనంతరం శ్రీ స్వామివారికి తోమాల సేవ మేల్ చాట్ వస్త్ర సేవలో పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది సోమవారం కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# అంతా ఓకే గ్రామంలోనే ఉంటారు ..గొడవలు పెట్టుకోవద్దు

**పెన్ పహాడ్,, మేజర్ న్యూస్:** అంతా ఒకే గ్రామంలో ఉంటారు ఎవరు కూడా గొడ వలు పెట్టుకోవద్దని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ అన్నారు సోమవారం జిల్లా ఎస్పీ నరసింహ మండల కేంద్రంలో, గాజుల మల్కాపురం, చిదేళ్ళ గ్రామాలలో ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద నామినేషన్ల ప్రక్రియను, పోలీసు బందోబస్తు పరిశీలించారు. అనంతరం గ్రామ ప్రజలతో, ఎన్నికల్లో నామినేషన్ వేసిన అభ్యర్థులతో మాట్లాడి ఎన్నికల నియమావళి పట్ల, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళి సందర్భంగా సమస్యాత్మక గ్రామాలను సందర్శించి ప్రజలకు ఎన్నికల నియమావళి గురించి వివరిస్తున్నామని ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలికి లోబడి నడుచుకోవాలని కోరారు. గ్రామంలో ప్రజలందరూ కలిసిమెలిసి ఉండి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని పోలీస్ సిబ్బందికి, ఎన్నికల నిర్వహణ సిబ్బందికి సహకరించాలని కోరారు, సమస్యలు సృష్టించకుండా ఉండడానికి సత్ప్రవర్తనతో ఉండడానికి గాను గుర్తించిన వ్యక్తులను బైండోవర్ చేస్తున్నామని అన్నారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే అలాంటి వారిపై పూచికత్తూ నగదును రెండు లక్షల నుండి ఐదు లక్షల వరకు కట్టించేలా చర్యలు తీసుకుంటున్నామని



స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా వారి ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు, ఎన్నికల్లో నిలబడుతున్న అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లో డబ్బు, మద్యం,ఇతర బహుమతులు అంటూ ప్రజలను ఇ ప్రలో భా లకుగురి చేయవద్దని కోరారు, . ఎన్నికల రోజు ముందు 144 నిబం ధనలు అమలులో ఉంటాయని ప్రజ లు గుంపులుగా చేరవద్దని కోరారు కార్యక్రమం లో డిఎస్పి ప్రసన్నకుమార్ సిఐ రాజశేఖర్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు పెన్ పహాడ్ ఎస్సై గోపికృష్ణ,పాల్గొన్నారు.

## గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



**ఆత్మకూర్ (ఎం), మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య సారథ్యంతో పల్లెర్ల గ్రామ బిజెపి సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తండ మంజుల నరసింహ గౌడ్ సోమవారం ఉదయం గ్రామంలో ఎస్సీ కాలనీ కుమ్మరివాడలో గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు వస్తువుల రోషమ్మను ఓటు అడుగుతున్నా అభ్యర్థి రాబోయే గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మాట ఇస్తూ గ్రామంలో ప్రతి సమస్యలకు ముందుండి తమ వంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా వార్డ్ మెంబర్ అభ్యర్థులు ఏలూరు వెంకటేశం లోడి బుచ్చమ్మ పొడుగు భార్గవి పెదగాని వెంకటయ్య లోడి మణికాంత్ సంఘపాక రజిత నాయకులు లోడి ఆనందు పొడుగు వెంకటేశం లోడి వెంకన్న సంఘపాక నరసింహ యూత్ నాయకులు తండ గోపీనాథ్ కన్నెబోయిన రవి తిమ్మేటి మల్లేష్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పలువురి చేరిక



**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజవర్గ పరిధిలోని వేములపల్లి మండలంమండలంమొల్కపట్నం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ మండల పార్టీ గ్రామ శాఖ అధ్య క్షులు పాదూరి కిరణ్ రెడ్డి, జిల్లా నాయకులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, రెమ డాల కర్ణాకర్, పెరిలి నగేష్, బారి పాండు, బొమ్మగాని హరికృష్ణ ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు తెలియజేశారు. గ్రామానికి చెందిన సోమనబోయిన సైదులు, రెమడాల సతీష్, ఈట నాగేందర్, ఈట జగదీష్, యల్లబోయిన లింగయ్య తదితరులు చేరగా పార్టీ కండువలు కప్పి వారిని ఆహ్వానించారు. పార్టీలో చేరిన కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల వెంకటరెడ్డి, బొడ్డు జానకి రాములు, రాచూరి వెంకన్న, కొమ్మనబోయిన ఆంజనేయులు, బొమ్మగాని జానకి రాములు, మోసాల సాయి, జేరిపోతుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహాపడిపూజ



**చింతపల్లి, మేజర్ న్యూస్ః** చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ కి చెందిన జర్నలిస్ట్ మోగుతాల శంకర్ గౌడ్ ఆధ్యర్యంలో జరుగుతున్న అయ్యప్ప స్వామి మహాపడిపూజ , అభిషేకం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్య క్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్, కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పడకంటి రాజు గౌడ్, నిరంజన్ గౌడ్,వడ్ల జగన్, పులిరాజు,జిట్ట జగన్,మోగుతాల దుర్గయ్య గౌడ్, పడకంటి మల్లేష్, నరేష్, కిషన్ నాయక్,రూప్ల, నర్సింహ నాయక్,మోతిరాం నాయక్, జైపాల్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు, స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజ ఏర్పాటుకు కృషి చేయాలి..



**నూతనకల్,మేజర్ న్యూస్ః** ఎయిడ్స్ రహిత సమాజ ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ లిఖిత్ కోరారు.సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని,నివారణ ఒక్కటే మార్గమన్నారు.వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్, సూపర్ వైజార్ చిన్ని, శైలజ, అనూహ్య, ఉషారాణి, సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**చండూరు, మేజర్ న్యూస్ః** గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 24వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, పాలకూరి కిరణ్, ఆనంద్, నజీర్, వెంకటేశ్వర్లు, యాలాద్రి, కోటేష్, బోడ యాదయ్య, వెంకన్న, బోడ సాయిరామ్, ప్రేమ్ కుమార్, బుషిపాక యాదగిరి, ఆంజనేయులు, లింగస్వామి, చంద్రశేఖర్, గిరి, నాగరాజు, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## అనిత నామనేషన్ దాఖలు



వలిగొండ, మేజర్ న్యూస్ఃమండల పరిధిలోని వెలువర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చెముడాల అనిత నర్సింగ్ అన్నారు సోమవారం వెలువర్తి క్లస్టర్ లో తన నామినేషన్ సమర్పించి అనంతరం మాట్లాడుతూ తనను ఆదరించి గెలి పిస్తే గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని గ్రామంలో పేరుకుపోయిన సమస్య లను తీర్చడానికే స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా నిలుపుతానని ఆమె తెలిపారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** అన్నారం గ్రామ ప్రజలు నన్ను సర్పంచ్ గా ఆశీ ర్వదిస్తే గ్రామాభివృద్ధి చేసి చూపిస్తానాని గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుంచాల ప్రవీణ్ రెడ్డి అన్నారు. అతడు మాట్లాడుతూ . సర్పంచ్ గా నన్ను గెలిపి స్తే ఎల్లవేళలా గ్రామములోనే ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయ సహకా రాలు అందిస్తానని అన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం, పార్లమెంటరీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలవడం,తుంగతుర్తి నియోజకవర్గస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మందుల సామేల్ గెలుపొందడం మన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అదేవిధంగా అన్నారం గ్రామ ప్రజలు జరగబోయే సర్పంచ్ ఎన్నిక లలో పార్టీలకు అతీతంగా నన్ను ఆశీర్వదించి గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందేలా కృషి చేస్తానని, గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతానని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**గుండాల, మేజర్ న్యూస్ః** మండలంలోని మాసాన్ పల్లి గ్రామానికి చెందిన పాలడుగు సాయి (24) ఉప్పల్ శాంతినగర్ లో డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఆర్థిక సమస్యతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను పిఎస్ఆర్ చారిటీ చైర్మన్ పంగా సతీష్ రెడ్డి పరామర్శించి, మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో యెలిపెద్ది వెంకట్ రెడ్డి,అట్ల రంజిత్ రెడ్డి,చంద్రగిరి యాదగిరి,ఆలకుంట్ల రాజు, పాలడుగు ఎల్లేష్,మెండే గుజ్జుల నరేష్, మహంకాళి రవి,పాలడుగు దేవా,పాలడుగు ఎల్లయ్య, యాదయ్య పాల్గొన్నారు.

## రాములు నామినేషన్ దాఖలు

వలిగొండ మేజర్ న్యూస్మండల పరిధిలోని మొగిలిపాక కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పులిపల ౹పుల రాములు అన్నారు. సోమవారం వెలువర్తి క్లస్టర్‌లో తన నామినేషన్ దాఖలు చేశారు. ఆయన మాట్లాడుతూస్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మొగిలిపాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో కృత నిశ్చయంతో రాజీలేని అభివృద్ధి చేసి చూపిస్తానని మొగిలిపాక గ్రామ ప్రజలు తనను అత్యధికమెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆయనతోపాటువార్డు సభ్యులుగా గుండెపురినరసింహ మొగిలిపాక లక్ష్మి మహం కాళి ఆనంద్ చారి జక్కుల గీత సయ్యద్ అబ్దుల్ జక్క పద్మ లు నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ మండల నాయకులు సత్తిరెడ్డి ముద్దసాని నరోత్తం రెడ్డి పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన మంత్రి కోమటిరెడ్డి

## ఎల్లమ్మ గూడెం కిడ్నాప్ వ్యవహారం రాజకీయ కుట్ర..

**నలగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:**

మంత్రి కోమటిరెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ బీసీ నేతల హెచ్చరించారు.నల్లగొండ నియోజకవర్గంలో వివిధ పదవులలో బీసీలకు పెద్దపీట వేసిన ఘనత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిదేనని నలగొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్,మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పలువురి బీసీ సంఘాల నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మంత్రి కోమట రెడ్డి వెంకట్రెడ్డి ఎక్కడ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశారు.గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థిని గ్రామాలలో మీరే అభ్యర్థిని ఎన్నుకొని గెలిపించుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి నల్లగొండ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారే తప్ప,ఇలాంటి చిల్లర పంచాయతీలో ఎన్నడు ఆయన చేసుకోరని పేర్కొన్నారు.గత 20 ఏళ్లుగా నల్గొండలో మంత్రి బీసీలకు పెద్దపీట వేస్తున్నాడన్నారు.వివిధ ఎన్నికలు,నామినేటెడ్ పోస్టులలో,జనరల్ స్థానా లలో బీసీలకు అవకాశం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ గా గతంలో వెంకట్ నారాయణ గౌడ్ ను 2సార్లు మున్సిపల్ చైర్మన్ చేయడంతో పాటు రాష్ట్ర మున్సిపల్ చాంబర్ అధ్యక్షునిగా నియమించడం జరిగిందని తెలిపారు.తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెంలో మామిడి యాదగిరి కిడ్నాప్ వ్యవహారం ఏదో కొత్త రాజకీయ డ్రామే నని ఎద్దేవ చేశారు.ఎన్నికల ముందు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి ఇలాంటివి చేయడం కొత్తేమి కాదని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను గెలిపించడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు.మంత్రి



ఆదేశాల మేరకు తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఇక్కడ ప్రతి కార్యకర్త పనిపనిచేశారన్నారు.చిల్లర పంచాయతీలలో తీన్మార్ మల్లన్న జోక్యం చేసుకొని మంత్రిపై ఆరోపణ చేయడం తగదన్నారు.బీసీల పక్షాన తీన్మార్ మల్లన్న పోరా డితే తామంతా తప్పకుండా మద్దతుగా ఉంటామని,మంత్రి కోమటిరెడ్డి వెంక ట్రెడ్డి ని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో ఎలాంటి కిడ్నాప్ జరగలేదని,గ్రామ అభివృద్ధికి సందీప్ రెడ్డి ఎంతో కృషి చేశాడనీ,బీసీలను ఆయన ఎన్నడు కించపరిచిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు.గ్రామంలో అన్ని వర్గాలను కలుపుకుపోతూ సేవా కార్యక్రమాలు చేస్తున్నాడనిపేర్కొన్నారు.ఐక్యంగా గ్రామస్తులంతా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవ డానికి ముందుకు రాగా,టిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక,గ్రామంలో బీసీ నాయకుడిని కిడ్నాప్ కథకు తెరలేపారన్నారు. దీనికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వంత పాడడం సరైన విధానం కాదన్నారు. మంత్రిపై అనవసరంగా ఆరోపణ చేస్తున్నారని విమర్శించారు.ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ బిసి సంఘాల నేతలు జూలకంటి శ్రీనివాస్,ప్రదీప్ నాయక్,జేరిపోతుల భాస్కర్, వజ్జ రమేష్ యాదవ్,అల్లి సుభాష్ యాదవ్, ఇటికాల శ్రీనివాస్,పిల్లి రమేష్ యాదవ్, గోగుల గణేష్ యాదవ్,గోవర్ధన్ గౌడ్,బొడ్డుపల్లి రాజేష్,బోనగిరి ప్రభాకర్,పాలకూరి శ్రీధర్,బోరిగం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం రేషన్ డీలర్‌ను నియమించాలి



**చిట్యాల,మేజర్ న్యూస్:**చిట్యాల పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రేషన్ షాప్ నెంబర్ 31 డీలర్ ను మార్చాలని , రేషన్ షాపు నెం:4 కు నూతన రేషన్ షాపు డీలర్ ను నియమించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ లు సోమ వారం చిట్యాల ఇంచార్జి తహసీల్దార్ విజయలక్ష్మి కి వినతిపత్రం సమర్పిం చారు.రేషన్ షాపు నెంబర్ 31 డీలర్ షిప్ ను ప్రభుత్వ నిబంధనలు పాటించ కుండా రాత పరీక్ష నిర్వహించకుండానోటిఫికేషన్ ఇవ్వకుండా, పట్టణ కేంద్రా నికి చెందిన వ్యక్తులకు కాకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుధంగా చిట్యాల మండలం వేరే గ్రామానికి చెందిన రాజేశ్వరి కి ఇవ్వడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు. కొత్తగా నోటిఫికేషన్ వేసి ప్రభుత్వ నిబంధ నల ప్రకారము రేషన్ షాప్ నెంబర్ 31 డీలర్ ని నియమించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా చిట్యాల పట్టణ కేంద్రంలో సూమరు 8సం, రాలుగా రేషన్- షాపు నెం 4 డిలర్షిప్ ఖాళీగా ఉంది. ఈరేషన్ షాపును 3వ షాపు డిలర్ కె.హేమలత నిర్వహిస్తుంది. ఈరేషన్‌షాపు ఇంచార్జినితొలగించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ ఇచ్చి చిట్యాల పట్టణ కేంద్రంలోని షాపు నెంబర్ 4కు కొత్త రేషన్ డీలర్‌ను నియమించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి దండు వెంకటరమణ రాజీనామా

మునుగోడు,మేజర్ న్యూస్: మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన దండు వెంకటరమణ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశానన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో కొరటికల్ గ్రామానికి ఎస్సీ జనరల్ రిజర్వేషన్ రావడంతో తనను సర్పంచ్ అభ్యర్థిగా పార్టీ తరపున పోటీ చేస్తానని అధిష్టానాన్ని అడిగానన్నారు. అయినా గాని నన్ను సర్పంచ్ అభ్యర్థిగా పరిగణించకపోవడంతో నా మనోభా వాలు దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు. పార్టీ నిర్ణయం పట్ల తీవ్ర అసం తృప్తిని వ్యక్తం చేస్తూ ఇకపై పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. నా అభ్యర్థిత్వాన్ని తిరస్కరించడం నాకు తీవ్ర మనస్థాపం కలిగించిందనీ ఆవేదన వ్యక్తం చేశారు.

## చిల్కానగర్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా



ఆత్మకూరు (ఎం), మేజర్ న్యూస్: మండలంలోని పల్లెర్ల గ్రామంలో సిపిఎం బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల వెంకటమ్మ మూడో వార్డ్ అభ్యర్థి కశరబోయిన మమత లింగస్వామి సోమవారం ఉదయం చిల్కానగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి ఓటర్లను తనకు రాబోయే గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కన్నబోయిన పెద్ద లక్ష్మమ్మ ను కోరుతూ కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి నోముల మల్లయ్య గౌడ్ నిమ్మ రెడ్డి నరేందర్ రెడ్డి ఏనుగు మోహన్ రెడ్డి మంగ శీను దండు నవీన్ మల్లేష్ అర్జున్ మంజుల రజిత అరుణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ



హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్: మండలపరిధిలోని 11 గ్రామ పంచాయతీలలో మూడో విడతలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచుల, వార్డు సభ్యుల అభ్య ర్థుల నుండి దరఖాస్తులను ఈనెల 3 వ తేదీ నుండి 5 వ తేదీ వరకు మం డల పరిధిలో ఏర్పాటు చేసిన నాలుగు క్లస్టర్ల కేంద్రాల ద్వారా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో సుమంత్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 వ నామినేషన్ల పత్రాల పరిశీలన, చెల్లుబాటు అయ్యే నామినేషన్ల తుది జాబితా విడుదల,7వ తేదీన అప్పీల స్వీకరణ,8వ తేదీన అప్పీల పరిష్కారం,9వ తేదీన నామినేషన్ల ఉపసం హారణ, ఎన్నికల్లో నిలిచే అభ్యర్థుల తుది జాబితా విడుదల జరుగుతుందని ఆయన తెలిపారు.అమరవరం క్లస్టర్ పరిధిలో: అమరవరం, అంజలిపురం, శ్రీనివాసపురం.లింగగిరి క్లస్టర్ పరిధిలో: లింగగిరి, సీతారాంపురం,లక్కవరం.బూరుగడ్డ క్లస్టర్ పరిధిలో : బూరుగడ్డ, కరక్కాయల గూడెం, మర్రిగూడెం,గోపాలపురం. వేపలసింగారం కస్టర్ పరిధిలో వేపల సింగారం లలో నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

## పంజాల శ్రీనివాస్ గౌడ్ నామినేషన్



**బీబీనగర్,మేజర్,న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీబీనగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పంజాల శ్రీనివాస్ గౌడ్ సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,మాజీ జెడ్పీటీసీ గోలి ప్రణీతపింగల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి సమక్షంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడుతూ నిరం తరంప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా నని,గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా బాధ్యతగా పనిచేస్తానని అని అన్నారు.గ్రామ ప్రజలు ఆశీర్వదించి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య నాయకులు ఎర్ర మనోహర్ రావు, కాసుల ఆంజనేయులు గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, పంజాల సత్తయ్య గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్,కాసుల రఘునందన్ గౌడ్,నెల్లుట్ల చంద్రవాస్, సోమ మత్యాలు,టంటం రఘు,సామల వేణు, ఎండి మోయిన్,పంజాల సదానంద్ గౌడ్,పొట్ట శరత్,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బాలయ్య



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మర్రిగూడ గ్రామపంచాయతీకి సంబంధించి సర్పంచ్ అభ్యర్థిగా బాలయ్యను ప్రకటిస్తున్నట్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు తీర్మానించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో సమావేశమైన నాయకులు నిర్ణయం తీసుకున్నట్లు గ్రామ శాఖ అధ్యక్షుడు పొనుగూటి శేఖర్ తెలిపారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆమోదం తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ మాస నీలిమా చంద్రశేఖర్, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మేతర్ యాదయ్య, యా సిన్ అలీ, షర్ఫుద్దీన్, పగడాల లింగయ్య, యాదయ్య, బండ యాదయ్య , దేవేం దర్ ,వెంకట్, ఎడ్ల ముత్తయ్య, గ్యార యాదగిరి, సిర్పంగి శీను, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన వివిధ పార్టీ నాయకులు



**బీబీనగర్,మేజర్,న్యూస్:** బీబీనగర్ పట్టణానికి చెందిన బిజెపి,బీఆర్ఎస్ నాయకులు దేవరుప్పల శ్రీధర్,దేవరుప్పల వెంకటేష్ సోమవారం మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పంజాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్,టంటం జహంగీర్ టంటం రఘు,పంజాల శ్రీకాంత్ గౌడ్,సామల వేణు,ఉప్పలాంచి శ్రీకాంత్,పేర బోయిన బసవరాజ్ యాదవ్,కాసుల సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డు వేస్తేనే ఓటేస్తాం!

## వేములపల్లి ఎన్ఎస్ పి క్యాంపులో వెలిసిన ఫ్లెక్సీ ఎన్నికల బహిష్కరణకు గ్రామస్తుల తీర్మానం

**మిర్యాలగూడ మేజర్ న్యూస్ :**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి గ్రామపంచాయతీ ఎన్ఎస్ పి క్యాంపు ప్రజలు తమ గ్రామంలో జరగబోయే పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో బహిష్కరి స్తున్నట్లు ఫ్లెక్సీని ఏర్పా టు చేశారు. గ్రామానికి వెళ్లేందుకు సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజాప్రతినిధు లకు, అధికారులకు వినతి పత్రాలు అందజేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామానికి సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టే వరకూ స్థానిక ఎన్నికలకు దూరంగా ఉండబోతున్నట్లు గ్రామస్తులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. మండల కేంద్రం నుంచి తమ కాలనీకి సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన అద్దంకి- నార్కట్ పల్లి,రహదారిపై ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరికిఫిర్యాదుచేసినా ఫలితం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.




దీంతో పలు రాజకీయ పార్టీ నాయకులు కాలనీవాసులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఉన్నతాధికారులతో పాటు ప్రజాప్రతినిధులు హామీ ఇస్తే తప్ప ఎన్నికల్లో పాల్గొనేది లేదని కాలనీవాసులు పేర్కొంటు న్నారు. అధికారులు ఏ మేరకు ఈ సమస్యపై స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** మాజీ జెడ్పిటిసి సభ్యులు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి దూదిమెట్ల సతయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ కన్ఫామ్ కాకపోవడంతో మనస్థాపనలో ఉండి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చిరుమర్తి లింగయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగటి మల్లికార్జున్ రెడ్డి , మాజీ ఎంపిటిసి దుబ్బాక శ్రీధర్, బైరెడ్డి కర్ణాకర్ రెడ్డి, పుల్లెంల వెంకట్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, వెంకన్న స్రవంతి, పాల్గొన్నారు.

## సర్వ మానవ వికాస మంత్రం - భగవద్గీత



**ఆలేరు,మేజర్ న్యూస్:**సర్వ మానవ వికాస మంత్రం గీత అనే భావంతో ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయంలో గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంచీపీఠం ఆస్థాన పండితులు శ్రీ లక్కావజ్జుల సుబ్రహ్మణ్య సిద్ధాంతి ముఖ్య అతిథిగా హాజరై భగవద్గీత యొక్క మహత్తును వివరిస్తూ ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మంలోని పవిత్ర గ్రంథం భగవద్గీత పుట్టినరోజును గీతా జయంతిగా ప్రతి సంవత్సరం మార్గశిర శుద్ధ ఏకాదశి నాడు జరుపుకుంటామని తెలిపారు. భగవద్గీతలోని 701 శ్లోకాలు,18 అధ్యాయాల సారాంశం ఒక్క వాక్యంలోనే ఉందని, అదే “యోగః కర్మసు కౌశలం” ౧ ప్రతి పని ధర్మబద్ధంగా, నిపుణతతో చేయాలని,పనిని తప్పించుకోవడానికి వంకలు వెతకరాదని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల వ్యవహర్త బండిరాజుల శంకర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో భగవద్గీత తప్పనిసరిగా ఉండాలని,ప్రతి ఒక్కరూ గీతా పారాయణం చేస్తూ జీవన విధానంలో ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేష్,అధ్యాపకులు జూకంటి సిద్ధులు,భీమేష్,రమేష్, వాణిశ్రీ,పరమేశ్వరి, అన్నపూర్ణ,ప్రసన్నలక్ష్మి,భవాని,దీపిక, కవిత,స్వరూప,పావని, పద్మలత ,శ్వేత,భవాని,మౌనిక,మమత,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ మృతికి కారకులపై చర్య తీసుకోవాలి

కోదాడ, మేజర్ న్యూస్ః



కర్ల రాజేష్ మృతికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారి కుటుం బానికి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తరుపున వారి ప్రతినిధి బృందం సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు.

## మత్స్య కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మత్స్య కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా నియమితులైన పాశం సంజయ్ బాబు ముదిరాజు సోమవారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తననియామకానికి సహకరించినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎలమొని శ్రీకాంత్, పాశం రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఫీజు రియింబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పెండింగ్ లో ఉన్న పదివేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు చేస్తున్న పాదయాత్రలో భాగంగా చౌటుప్పల్ కి సోమవారం చేరుకున్నారు.ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని పలు కళాశాల విద్యార్థులతో కలిసి చిన్న కొండూరు రోడ్డు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సర్టిఫికెట్లు మంజూరు పట్ల జీవో విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖమ్మం బిసి టౌన్ ప్రెసిడెంట్ శ్రీశ్రీ గౌనె, సాయి, వినయ్,ఉపేందర్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధి కోసం పారదర్శకంగా పనిచేస్తాం




**రామన్నపేట, మేజర్ న్యూస్:**కాలనీ అభివృద్ధి కోసం వాసులందరి సహకారంతో పారదర్శకంగా, సమగ్రమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మైత్రి కుటీర్ గేటెడ్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా నూతనంగా ఎన్నికైన ఎడ్ల నరేందర్ రెడ్డి,సుద్దాల ఎల్లయ్య తెలిపారు. ఆదివారం నాడు స్థానిక కమ్యూనిటీ హాల్లో వార్షిక ఎన్నికలు విజయ వంతంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా మేక మహేందర్ రెడ్డి, కోశా ధికారిగా విన్నుకోట రామ్మోహన్ రావు, మెంబర్స్ గా ఎం. రవీందర్ రెడ్డి,పవన్ నాయక్, సూర్య నారాయణ రాజు (చిన్న రాజు),నరసింహ రావు,రంగా రెడ్డి,ఉప్పల వెంకటేశ్వర్లు,నాగ మురళి కృష్ణ,నల్లాన నిర్మల్ కుమార్,వీర ప్రసాద్,వెంబడి వెంకటేశ్వర రావు ,రవీందర్ వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

## గురుకుల విద్యార్థినిలు తపాలా కార్యాలయం సందర్శన



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**మండల కేంద్రంలోని తపాలా శాఖ కార్యాలయంను గురుకుల పాఠశాల విద్యార్థినిలు సోమవారం సందర్శించారు.తపాలా శాఖ కార్యాలయంలో పోస్ట్ మాస్టర్ బి రమేష్ విద్యార్థులకు కార్యాలయంలో జరిపే పలు విషయాలపై లావాదేవీలు, లీటరసీ పట్ల అవగహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి విజిత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆర్థిక విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు.కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వజ్ర లిక్కర్ మార్ట్ ప్రారంభం

**తిరుమలగిరి మేజర్ న్యూస్-:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త మద్యం దుకాణాల పాలసీ నేపథ్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలో వైన్స్ షాపుల పునర్వ్యవస్థీకరణ జరుగుతోంది.ఈ క్రమంలో తొర్రూర్ రోడ్డు వైపు ఏర్పాటు చేసిన శ్రీ వజ్ర లిక్కర్ మార్ట్ (వైన్స్) సోమవారం నాడు ఘనంగా ప్రారంభించారు. కొత్త షాప్ ప్రారంభంతో ఆ ప్రాంత ప్రజలకు మద్యం కొనుగోలు మరింత సులభం కానుందని నిర్వాహకులు తెలిపారు. ఆధునిక సౌకర్యాలతో,పారదర్శక విక్రయ విధానంతో,వినియోగదారులకు మెరుగైన సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

